# శ్రీ వైఖానసాగమ సంక్షిప్త పరిచయం





సంకలనం :

"సంస్కృతమిత్ర"

డా॥ రేమెళ్ళ అవధానులు



శ్రీ వేదభారతి

హైదరాబాద్

2014

# శ్రీ వైఖానసాగమ సంక్షిప్త పరిచయం

## విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట–శ్రీ వేదభారతి | |
| 1. | వైఖానసం – సంక్షిప్తచరిత్ర | 9 |
| 2. | వైఖానసం – నిర్వచనాలు | 11 |
| 3. | వైఖానసానికి వేదాలకు సంబంధం | 17 |
| 4. | వైఖానసం – ఋషులు | 20 |
| 5. | వైఖానసం – ఆగమాలు | 26 |
| 6. | వైఖానసం – వైష్ణవం | 30 |
| 7. | వైఖానస సిద్ధాంతం | 33 |
| 8. | వైఖానసం – సంస్కారాలు | 43 |
| 9. | వైఖానస అర్చకుడు – విశిష్టత | 44 |
| 10. | దేవాలయములు – అర్చనా విధులు | 47 |
| 11. | వైఖానసం – సృష్టిక్రమం | 51 |
| 12. | వైఖానసం – పారిభాషిక పదాలు | 52 |
| 13. | వైఖానసం – విశిష్టత | 56 |
| 14. | వైఖానసం – భక్తి విశేషాలు | 60 |
| | ఉపయుక్త గ్రంథాలు | 63 |

# ముందుమాట

భారతదేశంయొక్క ఉనికి తన ఆధ్యాత్మికతపైన ఆధారపడి ఉందనే విషయం అందరికీ తెలిసినదే. ఆ ఆధ్యాత్మికత అతి పవిత్రమైన వేదాలపైన, వేదమూలకసిద్ధాంతాలపైన, వాటిని ఆధారంగా చేసుకొని విలసిల్లిన ఆచారవ్యవహారాలపైన ఆధారపడింది. విశ్వశ్రేయస్సును కాంక్షించి తపించిన మన మహర్షులు తమ పారమాత్మిక, ఆధ్యాత్మిక అనుభూతులను, రాబోయే తరతరాలువారు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించి, భిన్నభిన్న సంప్రదాయాల రూపంలో మనకందించారు. ఆ రకంగా కృషిచేసినవారు వైఖానసులు, వాలఖిల్యులు, సనకసనందనాదులు, సప్తర్షులు, ఇంకా ఎందరో, ఎందరెందరో ! వీరిలో అత్యంత కఠోరమైన దీక్షకు, తపస్సుకు మారుపేరైన వైఖానసులను గురించి వేదాలలోను, రామాయణ, మహాభారతాది ఇతిహాసాలలోను, పురాణాల్లోను కోకొల్లలుగా ప్రస్తావనలు కన్పిస్తున్నాయి. ఆ మహర్షులు, వారి శిష్యులు, ప్రశిష్యులు, చరిత్రకందని వారి కాలాలలో ప్రారంభించగా, ఆ సంప్రదాయ అనుయాయులు ఈనాటి వరకు సజీవంగా నిలబెట్టడానికి ఎంతో శ్రమించారు. అన్నింటికీ మించి కలియుగ వైకుంఠం తిరుమలపై కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరుని, ఇంకా అనేక క్షేత్రాల్లో శ్రీ లక్ష్మీనారాయణున్ని అనేక రూపాల్లో సహస్రాబ్దాలుగా సేవిస్తూ

వచ్చినవారు శ్రీ వైఖానస విధానానికి చెందినవారే! వారందరూ పడిన శ్రమకు మనం ఏమి ఇచ్చినా ఋణం తీర్చుకోలేము. వారిని, వారి సిద్ధాంతాలను తెలుసుకొని, నమస్కరించి, సాధ్యమైనంతవరకు ఆచరించడం ద్వారా మాత్రమే మన కృతజ్ఞతలను కొంతవరకైనా తెలుపుకొనినవారము అవుతాము.

అయితే తిరుమల క్షేత్రానికి వచ్చే ఏ కొద్దిమందికో తప్ప, కోట్లాదిమందికి వైఖానస విధానాన్ని గురించిగాని, దానిని తిరుమలలో అనుసరిస్తున్నారనే విషయం గురించిగాని, తెలియదు అని అనడంలో అతిశయోక్తి లేదు. అంతేకాదు. ఆధునికకాలంలో ఏర్పడిన జీవన సంఘర్షణలో తమ ప్రాథమికమైన జీవన అస్తిత్వాన్ని నిలబెట్టు కోవడానికి అన్యమార్గాలలో వెళ్ళవలసి వచ్చిన ఆ కుటుంబాలలోని యువకులు కూడా ఈ వైఖానస గ్రంథ పరిశీలన చేయలేని పరిస్థితులేర్పడ్డాయి! ఇవి ఇట్లాగే కొనసాగితే, మన మూలాలను మనమే విస్మరించడం ద్వారా, ఎటువంటి పరిణామాలకైనా దారితీయగల ప్రమాద పరిస్థితులు ఏర్పడ్డాయి! ఈ పరిస్థితులను శ్రీ వేదభారతి, మరికొన్ని సంస్థలు గుర్తించడం జరిగి, ఈ సమస్యా పరిష్కారానికి తమవంతు సేవను యథాశక్తి అందిస్తున్నాయి.

శ్రీ వేదభారతి వేదశబ్ద పరిరక్షణకు, వేదవిజ్ఞాన ప్రచారానికి

ఆహరహము కృషిచేస్తున్న ధార్మిక సంస్థ. ఒకవైపు అత్యంతము అరుదైన వేదపఠనాలను ఆధునిక కంప్యూటర్ మాధ్యమంలో నిక్షిప్తంచేసే ప్రయత్నాలు చేస్తూ, ఇంకొకవైపు మహర్షిప్రోక్తమైన సిద్ధాంతాలను, దర్శనాలను ఆధునిక శాస్త్రీయ సాంకేతిక విద్యలతో సమన్వయిస్తూ మహర్షి విజ్ఞానాన్ని పెద్ద పెద్ద గ్రంథాల రూపంలోను, సంక్షిప్తపరిచయ గ్రంథాల రూపంలోను, టి.వి.లలో ప్రసంగాల ద్వారాను సమాజానికి అందించడానికి ప్రయత్నిస్తోంది. ఆ మహాప్రయత్నం యొక్క కొనసాగింపే "వైఖానసాగమ సంక్షిప్త పరిచయం" అనే పేరుతో వెలువడుతున్న ఈ చిన్ని పుస్తకం !

సర్వజగద్రక్షకుడైన శ్రీనివాసుని అనుగ్రహంతో గత నాలుగు సంవత్సరాల క్రితం శ్రీ శ్రీనివాస దీక్షితులు గారితోను, శ్రీ జి. ప్రభాకరాచార్యులవారితోను పరిచయం ఏర్పడింది. వారు వైఖానస సంప్రదాయానికి తిరుమలలో ఉన్న వైఖానసాశ్రమం ద్వారా చేస్తున్న సేవలను మాటలతో వర్ణించలేము. వారి సేవా దృక్పథమే మాకు ప్రేరణ అయ్యింది. వారికి మా హృదయపూర్వక అభివందనములు. వారు అందించిన వైఖానస సాహిత్యంలోని విషయాలను పదిమందికీ సులభంగా అర్థమయ్యేట్లా అందించాలని సంకల్పం కలిగింది. పెద్దపెద్ద వ్యాసాలు వ్రాస్తే చదివే సమయం లేదంటున్నారు అధికసంఖ్యాకులైన మన యువతీ యువకులు. వారికి

సౌకర్యంగా ఉంటుందనే అభిప్రాయంతో "ప్రశ్నలు-సమాధానాలు" పద్ధతిని ఎన్నుకోవడం జరిగింది. అత్యంత విశిష్టమైన వైఖానస ఆగమాన్ని అత్యంత ప్రాథమిక స్థాయిలో ఉండే భక్తజనావళికి సంక్షిప్తంగా పరిచయం చెయ్యడానికి కృషిచేశాము.

వైఖానసంపై అనేకులు మహానుభావులు వెలువరించిన గ్రంథరాజాలలోని విషయాలను పరిశీలించేముందు, ఇది మొదటి మెట్టుగా ఉపయోగిస్తుందని భావిస్తున్నాం. పాఠకులు, భక్తవర్యులు తమ స్పందనను తెల్పినచో, ఇందులోని లోపాలను, మలిముద్రణలో సవరించు కుంటామని మనవి చేసుకుంటూ,

శ్రీనివాసుని సేవలో,

**డా॥ రేమెళ్ళ అవధానులు**